**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 200 గురువారం, ఫిబ్రవరి 20, 2025 ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2




# పెండింగ్‌లో ప్రాధాన్యం

**ఆర్థిక బిల్లుల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వ కొత్త సూత్రం**

**15 రోజులకోసారి సీఎం, డిప్యూటీ సీఎంల భేటీ?**


**టోకెన్లు వచ్చి పెండింగ్‌లో ఉన్న బీఆర్ఎస్ హయాంలోని బిల్లుల చెల్లింపుపై చర్చ**

హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బిల్లుల చెల్లింపులో ప్రాధాన్యం పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ బిల్లుల మంజూ రు క్రమంలో వస్తున్న అపవాదులు, ప్రతిపక్షాలు మోపు తున్న నిందలకు చెక్ పెట్టేలా అందుబాటులో ఉన్న నిధుల ను బట్టి ప్రాధాన్యతల వారీగా మంజూరు చేయాలని భావి స్తోంది. ఇందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలు ప్రతి 15 రోజులకోసారి సమా వేశం కావాలని, ఈ బిల్లులపై చర్చించి అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ముందుకెళ్లాలని నిర్ణయించినట్టు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకుగాను టోకెన్లు వచ్చి పెండింగ్‌లో ఉన్న బిల్లుల గురించి ఈ సమావేశంలో చర్చించి తగిన విధంగా నిర్ణయాలు తీసుకుంటారని తెలుస్తోంది. ప్రతినెలా రాష్ట్ర ఖజానాపై పెద్దభారం పడకుండా, తక్కువ నిధులతో ఎక్కువమందికి ప్రయోజనం కలిగే విధంగా ఉండే బిల్లులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని, పాఠశాలల్లో పుస్తకాలు, క్రీడా పరికరాల సరఫరా, మెడికల్ బిల్లులు, ఆరోగ్యశ్రీ ట్రస్టు, సర్పంచ్‌లకు రూ.5 లక్షల లోపు బిల్లులను వీలున్నంత త్వరగా క్లియర్ చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తోంది. తద్వారా ఇష్టారాజ్యంగా బిల్లులు ఇస్తున్నారన్న విమర్శలకు చెక్ పెట్టాలనేది అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కాంగ్రెస్ పార్టీ పెద్దల ఉద్దేశమనే చర్చ ప్రభుత్వవర్గాల్లో జరుగుతోంది.

**అంతర్గత విమర్శలకూ తావు లేకుండా**

మరోవైపు రాష్ట్ర ప్రభుత్వంలో భాగమైన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా బిల్లుల మంజూరులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాము చెప్పినా బిల్లులు రావడం లేదనే అసంతృప్తితో వారున్నారనేది

(మిగతా 2వ పేజీలో)



# మిర్చి రైతుల కోసం కేంద్రమంత్రికి చంద్రబాబు లేఖ

**ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలంటూ మంత్రి శివరాజ్ సింగ్ కు లేఖ**

**మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద వెంటనే మిర్చి పంటను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి**

**రైతులు అమ్ముకునే ధరకు, సాగు వ్యయానికి మధ్య పొంతన ఉండటం లేదని వ్యాఖ్య**

ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలంటూ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి శివరాజ్ సింగ్ కు లేఖ రాశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రైతులను ఆదుకోవాలని కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతుల నుంచి వెంటనే మిర్చి పంటను

(మిగతా 2వ పేజీలో)



# ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

## ఢిల్లీకి నాలుగో మహిళా ముఖ్యమంత్రి

న్యూఢిల్లీ: పదకొండు రోజుల సస్పెన్స్‌కు తెర పడింది. ఢిల్లీ ముఖ్యమంత్రి ఎవరో తేలిపోయింది. కొన్నాళ్లుగా ముఖ్యమంత్రులుగా కొత్త ముఖాలకు అవకాశమిస్తున్న ఆనవాయితీని ఢిల్లీ విషయంలోనూ బీజేపీ అధిష్టానం కొనసాగించింది. అంతటితో ఆగకుండా ఓ మహిళకు పట్టం కడుతూ బుధవారం అనూహ్య నిర్ణయం తీసుకుంది. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన 50 ఏళ్ల రేఖా గుప్తాను సీఎంగా ఎంచుకుంది. సుష్మా స్వరాజ్ (బీజేపీ), షీలా దీక్షిత్ (కాంగ్రెస్), ఆతిశీ (ఆప్) తర్వాత ఆమె ఢిల్లీకి నాలుగో మహిళా సీఎం కానున్నారు. మదన్‌లాల్ ఖురానా, సుష్మ, సాహెబ్‌సింగ్ వర్మ తర్వాత రాష్ట్రానికి మొత్తమ్మీద నాలుగో బీజేపీ సీఎం కూడా. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రస్తుతం మహిళలెవరూ సీఎంగా లేరు. దాంతో ఆ పార్టీ నుంచి ఏకైక మహిళా ముఖ్యమంత్రిగానూ రేఖ నిలవనున్నారు. దేశవ్యాప్తంగా చూస్తే మమతా బెనర్జీ తర్వాత రెండో మహిళా సీఎం అవుతారు. గురువారం సాయంత్రం రాంలీలా మైదానంలో అట్టహాసంగా జరిగే బహిరంగ సభలో రేఖ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతలతో పాటు సినీ, పారిశ్రామిక ప్రముఖులు కూడా పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొననున్నారు. రేఖకు అమిత్ షా అభినందనలు తెలిపారు. రాజధాని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఆమె నాయకత్వంలో నూతన బీజేపీ ప్రభుత్వం రేయింబవళ్లూ కృషి చేస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు. తాజా మాజీ సీఎం ఆతిశితో పాటు ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ కూడా రేఖకు అభినందనలు తెలిపారు.

**పర్వేశ్ అనుకున్నా...**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించి ఆప్ పదేళ్ల పాలనకు తెర దించడం తెలిసిందే. రాష్ట్రంలో 27 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత అధికారం

(మిగతా 2వ పేజీలో)

# ఏపీ అనధికార నీటి తరలింపును అడ్డుకుంటాం

**2 రాష్ట్రాల మధ్య న్యాయబద్ధమైన నీటి పంపిణీకి చర్యలు**

**కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ హామీ**

**రాష్ట్ర మంత్రి ఉత్తమ్ చేసిన విజ్ఞప్తులపై సానుకూల స్పందన**

**'మేడిగడ్డ'పై నెలాఖరులోగా ఎన్డీఎస్ఏ నివేదిక అందజేస్తాం**

**ప్రాజెక్టులకు అనుమతులు, నిధుల ప్రతిపాదనలు పరిశీలిస్తాం**



హైదరాబాద్: శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి ఏపీ అనధికారికంగా నీళ్లను తరలించుకోవడాన్ని అడ్డుకోవడంతో పాటు ఏపీ, తెలంగాణ మధ్య న్యాయమైన రీతిలో నీటి పంపిణీ జరిగేలా కేంద్రం చర్యలు తీసుకుంటుందని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చెప్పారు. మేడిగడ్డ బరాజ్‌పై నెలాఖరులోగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నివేదికను అందజేస్తామని తెలిపారు. అఖిల భారత నీటిపారుదల శాఖ మంత్రుల సదస్సులో పాల్గొనుడానికి రాజస్తాన్‌లోని ఉదయ్‌పూర్‌కు వెళ్లిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి బుధవారం అక్కడ సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీతో సమావేశమై చర్చలు జరిపారు.

**కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకోవాలి: ఉత్తమ్**

మేడిగడ్డ బరాజ్‌పై ఎన్డీఎస్ఏ ఆధ్వర్యంలో ఏడాది కాలంగా విచారణ సాగుతుండడంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. బరాజ్ పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలతో తుది నివేదికను సాధ్యమైనంత త్వరగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత రబీ సీజన్‌లో ఏపీ శ్రీశైలం జలాశయం, నాగార్జునసాగర్ కుడి కాల్వ ద్వారా అదనపు నీళ్లను అక్రమంగా తరలిస్తోందని చెప్పారు. సాగర్ కింద తెలంగాణలో సాగు చేస్తున్న ఆయకట్టు పంటలు, ప్రత్యేకించి ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో

(మిగతా 2వ పేజీలో)



# ఎల్ఆర్ఎస్‌కు లైన్‌క్లియర్

**మార్చి 31లోపు చెల్లిస్తే ఫీజులో 25 శాతం రాయితీ**

**2020 ఆగస్టు 28 నాటికి ఉన్న లేఅవుట్లకు పథకం వర్తింపు**

**గతంలో ప్లాట్లు కొని రిజిస్ట్రేషన్ చేసుకోని వారికీ రాయితీ**

**ఎల్ఆర్ఎస్ కింద గతంలో దరఖాస్తు చేసుకోని వారికీ చాన్స్**

**డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి,శ్రీధర్‌బాబు సమీక్ష**

**వేగంగా దరఖాస్తుల పరిశీలనకు ఆదేశం**

**ఖజానాకు 20 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా**

హైదరాబాద్: నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకానికి (ఎల్ఆర్ఎస్)కు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. బుధవారం సచివాలయంలో ఎల్ఆర్ఎస్ అంశంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఉన్నతస్థాయిలో సమీక్షించారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలును వేగవంతం చేయాలని నిర్ణయించారు. 2021లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకొన్నవారిలో.. 2020 ఆగస్టు 28కు ముందు నాటి అక్రమ లేఅవుట్లనే క్రమబద్ధీకరించనున్నారు. మార్చి 31వ తేదీలోపు పూర్తిగా ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించినవారికి 25శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లేఅవుట్లలో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల క్రమబద్ధీకరణకు కొన్ని వెసులుబాట్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఒక లేఅవుట్‌లో 10శాతం ప్లాట్లు రిజిస్టరై.. 90శాతం ప్లాట్లు మిగిలిపోయినా ఎల్ఆర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్ చేసుకునే అవకాశం కల్పించారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్‌డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా క్రమబద్ధీకరణ చాన్స్ ఇచ్చారు. ఈ కేటగిరీల వారికి కూడా మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే, ఫీజులో 25 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకాన్ని రోజు వారీగా సమీక్షించాలని కూడా

(మిగతా 2వ పేజీలో)

# ఎల్‌ఆర్‌ఎస్‌కు లైన్‌క్లియర్



నిర్ణయానికి వచ్చారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రులు విజ్ఞప్తి చేశారు.

**నిషేధిత భూముల జాబితా పట్ల అప్రమత్తం**

ఎల్‌ఆర్‌ఎస్‌కు సంబంధించి నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో జాగ్రత్త వహించాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. సాధారణ ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్‌ఆర్‌ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని స్పష్టం చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ కోసం జనం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా.. సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దనే చెల్లింపులు చేసి ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, దాన కిషోర్, నవీన్ మిట్టల్, జయేశ్ రంజన్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ కమిషనర్ బుద్ధ ప్రకాశ్ జ్యోతి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

**రూ.20 వేల కోట్ల రాబడి అంచనా**

రాష్ట్రంలో 2021లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ పథకానికి శ్రీకారం చుట్టింది. దానికి రాష్ట్రవ్యాప్తంగా 25.67 లక్షల దరఖాస్తులు వచ్చాయి. కానీ కోర్టు కేసుల కారణంగా ప్రభుత్వం ఈ పథకాన్ని నిలిపివేసింది. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఎల్‌ఆర్‌ఎస్‌పై దృష్టి పెట్టింది. అప్పటికే దరఖాస్తు చేసుకున్నవారు తగిన ఫీజు చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకొనేందుకు చర్యలు చేపట్టింది. ఈ నిర్ణయం అమల్లోకి రావడానికి ఆలస్యమైంది. తాజాగా బుధవారం మంత్రులు సమావేశమై ఎల్‌ఆర్‌ఎస్‌కు ఆమోదం తెలిపారు. మార్చి 31వ తేదీలోపు ఈ ప్రక్రియ పూర్తి చేయడం ద్వారా రాష్ట్ర ఖజానాకు సుమారు రూ.20 వేల కోట్లు ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు.

**ఇక వేగంగా దరఖాస్తుల పరిశీలన**

రాష్ట్రంలో ఎల్‌ఆర్‌ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులు సుమారు 25.67 లక్షలు. ఇందులో 13,844 దరఖాస్తులకు సంబంధించి రూ.107.01 కోట్లు చెల్లింపు కూడా పూర్తయింది. మరో 9.21 లక్షల దరఖాస్తులను పరిశీలించి ఎల్‌ఆర్‌ఎస్‌కు ఆమోదయోగ్యమైనవిగా గుర్తించారు. ఫీజు చెల్లించాలని నోటీసులు కూడా జారీ చేశారు. ఇంకా ఆయా నగర పాలక సంస్థలు, మున్సిపాలిటీలు, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, గ్రామ పంచాయతీల పరిధిలో వచ్చిన మిగతా సుమారు 16 లక్షల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను ఇకపై వేగవంగా చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

# సీఈసీగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్

**18 సంవత్సరాలు నిండిన**

**ప్రతీ భారతీయుడు ఓటర్‌గా మారాలని పిలుపు**

**ఎన్నికల కమిషనర్‌గా వివేక్ జోషి బాధ్యతల స్వీకరణ**



న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ)గా జ్ఞానేశ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గత ఏడాది మార్చి నెల నుంచి కేంద్ర ఎన్నికల సంఘంలో ఎలక్షన్ కమిషనర్‌గా సేవలందిస్తున్న జ్ఞానేశ్‌ను సీఈసీగా ఎంపికచేస్తూ ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ రాష్ట్రపతి ముర్ముకు సిఫార్సు చేయడం, వెనువెంటనే ఆ సిఫార్సును ఆమోదిస్తూ, ఆయనను సీఈసీగా నియమిస్తూ గెజిట్ నోటిఫికేషన్ వెలువడటం తెల్సిందే. మరోవైపు హరియాణా కేడర్ మాజీ ఐఏఎస్ అధికారి వివేక్ జోషి ఎన్నికల కమిషనర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాజీవ్ కుమార్ సీఈసీగా పదవీ విరమణ చేశాక ఆ బాధ్యతలు స్వీకరించిన తర్వాత జ్ఞానేశ్ మాట్లాడారు. "దేశ నిర్మాణంలో తొలి సోపానం ఓటు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడు ఓటర్‌గా కొత్త బాధ్యతలు స్వీకరించాలి. ప్రతి ఎన్నికల్లో తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి. భారత రాజ్యాంగంలోని ఎన్నికల చట్టాలు, నియమ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల సంఘం అప్పుడు, ఇప్పుడు, ఎల్లప్పుడూ ఓటర్లకు అండగా నిలబడుతుంది" అని జ్ఞానేష్ స్పష్టం చేశారు. జ్ఞానేశ్ ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో కీలకమైన సార్వత్రిక ఎన్నికలు, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలతోపాటు హరియాణా, మహారాష్ట్ర, జార?ండ్, ఢిల్లీ రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీలకు సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించారు. మరోవైపు ఎలక్షన్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన వివేక్ జోషి గతంలో హరియాణా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. ఐఐటీ రూర్కీలో మెకానికల్ ఇంజనీరింగ్ పట్టభద్రుడైన జోషి ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంలోని ఎలక్షన్ కమిషనర్లలో అత్యంత పిన్న వయస్కుడు. అయితే సీనియారిటీ ప్రకారం ఒకవేళ ఈయన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా పదోన్నతి పొందితే ఈయన సారథ్యంలోనే 2029లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.

## సీఎం సిద్ధరామయ్యకు భారీ ఊరట



బెంగళూరు : ముడా కేసులో కర్నాటక సీఎం సిద్ధరామయ్యకు భారీ ఊరట దక్కింది. ఆయనకు లోకాయుక్త క్లీన్ చిట్ ఇచ్చింది. ముడా కుంభకోణంలో సీఎం సిద్ధరామయ్యకు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది.

**ముడా స్కాం ఇదే..**

మైసూరు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ(ముడా) భూముల కేటాయింపుల వివాదంలో.. ఖరీదైన భూములు ఆయన భార్య పార్వతికి దక్కేలా సిద్ధరామయ్య కుట్ర చేశారని సమాచార హక్కు చట్టం కార్యకర్తలు టీజే అబ్రహాం, ఎస్పీ ప్రదీప్, స్నేహమయి కృష్ణ చేసిన అభ్యర్థనపై రాష్ట్ర గవర్నర్ సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఏకంగా ముఖ్యమంత్రిపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ థావర్ చంద్ గెహ్లాత్ అనుమతి ఇవ్వటం కర్ణాటక రాజకీయల్లో సంచలనం సృష్టించింది. కాగా, సిద్ధరామయ్య భార్య పార్వతికి మైసూరులోని కేసరే గ్రామంలో 3 ఎకరాల భూమి ఉంది. దాన్ని ఆమె సోదరుడు మల్లికార్జున్ ఆమెకు బహుమతిగా ఇచ్చారు. అయితే, ఈ భూమిని అభివృద్ధి కోసం ముడా స్వాధీనం చేసుకుంది. పరిహారం కింద 2021లో పార్వతికి దక్షిణ మైసూరులోని ప్రధాన ప్రాంతమైన విజయనగర్‌లో 38,283 చదరపు అడుగుల ప్లాట్‌ను ప్రభుత్వం కేటాయించింది. పరిహారం కింది ఇచ్చిన ప్లాట్ మార్కెట్ విలువ కేసరేలో ఆమె నుంచి స్వాధీనం చేసుకున్న భూమికంటే ఎక్కువ అని బీజేపీ ఆరోపించింది. దీంతో ముడా కుంభకోణం తెరపైకి వచ్చింది.

# ప్రమాదంలో 'శ్రీశైలం'

**జలాశయం స్పిల్‌వే**

**దిగువన విస్తరిస్తున్న భారీ గుంత**



హైదరాబాద్: రెండు తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు భద్రత ప్రమాదంలో ఉందని... తక్షణమే జోక్యం చేసుకోవాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ)కి తెలంగాణ రాష్ట్రం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆనకట్టల భద్రత కమిటీ చైర్మన్ హోదాలో రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) ఎన్.అనిల్‌కుమార్ బుధవారం ఎన్డీఎస్ఏ చైర్మన్‌కు లేఖ రాశారు. 1981లో నిర్మించిన శ్రీశైలం జలాశయానికి 2009లో వచ్చిన భీకర వరదలతో స్పిల్ వే దిగువన నీళ్లుపడే ప్రాంతంలో భారీ గుంత (ప్లంజ్ పూల్) ఏర్పడిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడంతో.. క్రమంగా ప్లంజ్ పూల్ విస్తరిస్తూ, జలాశయానికి ముప్పుగా పరిణమించిందని లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీశైలం జలాశయాన్ని 14 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునేలా డిజైన్ చేయగా.. 2009లో ఏకంగా 25లక్షల క్యూసెక్కుల వరద వచ్చిందని వివరించారు. భారీగా నీటి విడుదలతో.. స్పిల్ వేకు దిగువన భూమి కోతకు గురై భారీ గుంత ఏర్పడిందని తెలిపారు. ఈ గుంతను పూడ్చకపోతే 143.23 మీటర్ల ఎత్తున్న జలాశయం పునాదులను బలహీనపరిచి, డ్యామ్‌కు ప్రమాదకరంగా మారుతుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషియనోగ్రఫీ వంటి సంస్థలు అధ్యయనంలో తేల్చాయని వివరించారు.

**జలాశయానికి ప్రమాదం జరిగితే భారీ నష్టం**

శ్రీశైలం జలాశయానికి ప్రమాదం జరిగితే దిగువ ప్రాంతాలను భారీ వరద ముంచేస్తుందని.. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో తీవ్ర విపత్తును సృష్టిస్తుందని లేఖలో అనిల్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు కింద ఆయకట్టుకు సాగునీటి సరఫరా, జల విద్యుదుత్పత్తి నిలిచిపోతాయని పేర్కొన్నారు. జలాశయం పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై తక్షణమే నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని ఎన్డీఎస్ఏను కోరారు. వచ్చే వానాకాలంలో గుంత మరింత విస్తరించకుండా తాత్కాలిక మరమ్మతులు చేపట్టే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం జలాశయం రక్షణకు చర్యలు తీసుకోకపోతే దిగువన ఉన్న నాగార్జునసాగర్, ప్రకాశం బరాజ్‌లు సైతం ప్రమాదాన్ని ఎదుర్కొంటాయన్నారు. అదే జరిగితే ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో తాగు, సాగునీటితోపాటు చెన్నైకి తాగునీటి సరఫరా సైతం నిలిచిపోతుందని వివరించారు.

# పెండింగ్‌లో ప్రాధాన్యం



కాంగ్రెస్ పార్టీలో బహిరంగ రహస్యమే. ఈ అసంతృప్తికి కూడా చెక్ పెట్టాలని కాంగ్రెస్ అధిష్టానం సూచించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పార్టీలో అంతర్గత విమర్శలకు కూడా తావులేకుండా పెండింగ్ బిల్లుల మంజూరులో ప్రాధాన్యం పాటించాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ తమ ప్రాధాన్యతల ప్రకారం అడిగే బిల్లులను కూడా వీలున్నంత త్వరగా క్లియర్ చేసేలా 15 రోజులకోసారి జరిగే సీఎం, డిప్యూటీ సీఎంల భేటీలో నిర్ణయాలు తీసుకుంటారని సమాచారం.

## మిర్చి రైతుల కోసం కేంద్రమంత్రికి చంద్రబాబు లేఖ

కొనుగోలు చేయాలని అన్నారు. ఈ నెల 14న ఢిల్లీలో మిర్చి రైతుల పరిస్థితి, ధరల పతనంపై జరిగిన సమావేశం వివరాలను చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను కూడా సమర్పించినట్లు సీఎం గుర్తు చేశారు. గత పదేళ్లలో మిర్చి ఉత్పత్తి, ధరల వివరాలను కూడా లేఖలో తెలిపారు. ఈ మధ్య మిర్చి ధరలు బాగా పడిపోయాయని చంద్రబాబు పేర్కొన్నారు. సాధారణ మిర్చి క్వింటాల్ కు రూ. 11 వేలు, ప్రత్యేక వెరైటీ మిర్చి క్వింటాలు రూ. 13 వేలకు పడిపోయిందన్నారు. ఆ ధర గతంలో రూ. 20 వేలుగా ఉండేదన్నారు. విదేశాలకు మిర్చి ఎగుమతి తగ్గిపోవడం కూడా ఈ పరిస్థితికి ఒక కారణమని అన్నారు. మిర్చి ధరలు బాగా తగ్గిపోవడంతో రైతులకు ఆర్థిక కష్టాలు తప్పడం లేదన్నారు. రైతులు అమ్ముకునే ధరకు, సాగు వ్యయానికి మధ్య పొంతన ఉండటం లేదన్నారు. 50 శాతం నిష్పత్తిలో కాకుండా 100 శాతం నష్టాన్ని కేంద్రం భరించాలని విజ్ఞప్తి చేశారు. మార్కెట్ జోక్యం ద్వారా తగ్గిన ధరను భర్తీ చేసేలా చూడాలని కోరారు.

# ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

చేపట్టబోతోంది. మాజీ సీఎం సాహెబ్‌సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్ వర్మకు సీఎంగా చాన్స్ దక్కుతుందని తొలుత భావించారు. కేజ్రీవాల్‌ను ఓడించి జెయింట్ కిల్లర్‌గా నిలవడంతో ఆయన పేరు మార్మోగింది. కానీ క్రమంగా పలువురు ఇతర నేతల పేర్లు తెరపైకి వచ్చాయి. ఈసారి మహిళకే అవకాశమని కొద్ది రోజులుగా బీజేపీ నేతలే చెబుతుండటంతో రేఖ పేరు ప్రముఖంగా విన్పించింది. చివరికదే నిజమైంది. బుధవారం సాయంత్రం ఢిల్లీ బీజేపీ శాసనసభా పక్ష భేటీ జరిగింది. రేఖను శాసనసభా పక్ష నేతగా పర్వేశ్ వర్మ తదితర సీనియర్లు ప్రతిపాదించగా ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అనంతరం ఎల్పీ భేటీకి పరిశీలకులుగా వచ్చిన బీజేపీ అగ్ర నేతలు రవిశంకర్ ప్రసాద్ తదితరులతో కలిసి రేఖ రాజ్‌నివాస్‌కు వెళ్లారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు సంసిద్ధత వెలిబుచ్చారు.

ఎమ్మెల్యేగా తొలిసారి నెగ్గిన రేఖా గుప్తాను ఢిల్లీ సీఎంగా ఎంచుకోవడం ద్వారా బీజేపీ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఎంతోమంది సీనియర్లున్నా చాలా సమీకరణాలు ఆమెకు అనుకూలించాయి. మహిళ కావడంతో పాటు వైశ్య (బనియా) సామాజికవర్గం కూడా కలిసొచ్చింది. ఆప్ అధినేత కేజ్రీవాల్‌ది కూడా బనియా సామాజికవర్గమే. ఇక ఆ పార్టీకి చెందిన మహిళా నేత ఆతిశి తాజా మాజీ సీఎం. రేఖ ఎంపిక వెనక ఈ రెండు అంశాలనూ బీజేపీ అధిష్టానం దృష్టిలో ఉంచుకున్నట్టు కన్పిస్తోంది. పార్టీ పట్ల తిరుగులేని విధేయత వీటికి తోడైంది.

**మహిళల్లో మరింత ఆదరణ కోసం...**

ఈసారి ఢిల్లీ ఎన్నికల్లో పురుషుల కంటే మహిళలే అధికంగా ఓట్లేశారు. పురుషుల ఓట్లపై అధికంగా ఆధారపడ్డ ఆప్ పరాజయం పాలవగా మహిళల ఆదరణే తమకు అధికారం అందించిందని బీజేపీ నాయకత్వం భావిస్తోంది. అందుకే మహిళను సీఎం చేసి వారి రుణం తీర్చుకోవాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. బీజేపీ నుంచి 9 మంది మహిళలు పోటీ చేయగా నలుగురు గెలిచారు.

**ఆరెస్సెస్‌తో బంధం**

50 ఏళ్ల రేఖ వివాదాలకు సుదూరం. ఆర్ఎస్ఎస్‌తో ఆమెది సుదీర్ఘ అనుబంధం. 1974 జూలై 19న హరియాణాలో జన్మించారు. ఢిల్లీలోని దౌలత్‌రామ్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ చేస్తుండగానే ఏబీవీపీలో చేరారు. ఢిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికలతో ఏబీవీపీ అభ్యర్థిగా రాజకీయ అరంగేట్రం చేశారు. విద్యార్థి సంఘం కార్యదర్శిగా, అధ్యక్షురాలిగా పనిచేశారు. తర్వాత న్యాయ విద్య అభ్యసించి కొంతకాలం అడ్వొకేట్‌గా ప్రాక్టీస్ చేశారు. 2002లో బీజేపీలో చేరి యువజన విభాగం జాతీయ కార్యదర్శి సహా పలు హోదాల్లో పని చేశారు. మూడుసార్లు ఢిల్లీ కౌన్సిలర్‌గా గెలిచారు. సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎస్‌డీఎంసీ) మేయర్‌గా సేవలందించారు. మహిళలు, చిన్నారుల సంక్షేమానికి కృషి చేశారు. బాలికల విద్య కోసం సుమేధ యోజన ప్రారంభించారు. 2022లో ఢిల్లీ మేయర్ పదవికి పోటీ పడి ఆప్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ చేతిలో ఓడారు. ప్రస్తుతం రేఖ బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలు. అసెంబ్లీ ఎన్నికల్లో షాలిమార్‌బాగ్ నుంచి 29,595 వేల ఓట్ల మెజార్టీతో ఆప్ అభ్యర్థిపై గెలిచారు.

## ఏపీ అనధికార నీటి తరలింపును అడ్డుకుంటాం

సాగు చేస్తున్న ఆయకట్టు పంటలను కాపాడేందుకు కేంద్రం అత్యవసరంగా జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పారదర్శకతతో పాటు భవిష్యత్తు వివాదాల నివారణ కోసం శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలతో పాటు కృష్ణా నదిపై 35 చోట్ల టెలిమెట్రీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. వీటితో నీటి వినియోగం సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి వీలు కలుగుతుందని, వాటాలకు కట్టుబడి నీళ్లు తీసుకునేందుకు దోహదపడుతుందని సూచించారు. మంత్రి అభిప్రాయంతో కేంద్ర మంత్రి ఏకీభవించారు. ఏపీతో ఉన్న నీటి వివాదాల్లో జోక్యం చేసుకుని తెలంగాణ ఆందోళనలకు పరిష్కారం చూపాలంటూ మంత్రి చేసిన విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు సత్వర అనుమతులిస్తామని భరోసా ఇచ్చారు.

**జీరో వడ్డీ, 50 ఏళ్ల గడువుతో రుణాలు.. కేంద్రం**

సీతారామ, సీతమ్మసాగర్, పాలమూరు%-%రంగారెడ్డి వంటి కీలక ప్రాజెక్టులకు సత్వర అనుమతులతో పాటు నిధులను కేటాయించాలని ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. పాల మూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులకు జీరో వడ్డీతో పాటు తిరిగి చెల్లింపులకు 50 ఏళ్ల గడువుతో రుణాలు అందించేందుకు ఉన్న అవకాశాలను కేంద్రం పరిశీలిస్తుందని ఈ సందర్భంగా దేబశ్రీ ముఖర్జీ హామీ ఇచ్చారు. నెల రోజుల్లోగా సీతారామ ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. మూసీ ప్రక్షాళన, పునరుద్ధరణతో పాటు గోదావరి-మూసీ అనుసంధానం ప్రాజెక్టుకు కేంద్ర సహాయం అందించాలని కోరగా, ప్రతిపాదనలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. ప్రపంచ బ్యాంకు సహకారంతో అమలు చేస్తున్న డ్యామ్ రిహాబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్టు (డ్రిప్) కింద శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలకు మరమ్మతుల నిర్వహణతో పాటు జలాశయాల్లో పూడిక తొలగింపునకు చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో కేంద్రం రాష్ట్రానికి సూచించింది. కాగా ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా జలాల పంపిణీపై కృష్ణా ట్రిబ్యునల్-2లో జరుగుతున్న విచారణ సత్వరంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా పాల్గొన్నారు.



## పుట్టువెంట్రుకల వేడుకలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు

జనసముద్రంన్యూస్ ఫిబ్రవరి 19 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సామర్లకోట గ్రామానికి చెందిన పాయం భాస్కరరావు, కౌసల్య గార్ల కుమార్తె చి!! వర్షిత పుట్టువెంట్రుకల వేడుకలో పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా చిన్నారి చిరంజీవి వర్షితను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ వేడుకలో శాసనసభ్యునితోపాటు పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దళితుల స్మశాన వాటికకు సరైనవసతులు కల్పించాలి మేకల రాజా ఎమ్మార్పీఎస్ మధిర మండల అధ్యక్షులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఫిబ్రవరి 19

మధిర ఎస్సీ కాలనీకి చెందిన ఇల్లందులపాడు సమీపంలో ఉన్న దళితుల స్మశాన వాటికకు సౌకర్యాలు కల్పించాలి. దళితులకు సంబంధించిన స్మశాన వాటికకు చుట్టూ గోడ..ఒక బోరు పంపు,రోడ్డు,కల్పించాలి.. స్మశాన వాటిక చుట్టూ గోడ లేకపోవడం వలన సమాధుల మీద బర్రెలు తొక్కుకుంటూ వెళ్తున్నాయి.. కావున అధికారులు స్పందించే చుట్టూ కాంపౌండ్ వాల్ అలాగే చేతి బోర్ పంపు వేయిస్తారని అధికారులను కోరడం జరిగింది.. ఈ కార్యక్రమం లోమేకల రాజా ఎమ్మార్పీఎస్ మధిర మండలఅధ్యక్షులు లిఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గద్దల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు





## ఘనంగా పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.19)జనసముద్రం న్యూస్ బీబీనగర్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ జన్మదిన సందర్భంగా శాలువతో సత్కరించి,కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ మరియు మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి పంజాల వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ బీబీనగర్ పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,నాయకులు కోరిమీల్ల కృష్ణారెడ్డి,సామల ప్రవీణ్ రెడ్డి,పల్లా భాస్కర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి,తుర్పునూరి రవి గౌడ్,బుయ్య సంతోష్ గౌడ్,జిట్టా జశ్వంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.





## నూతన ఎస్సీ డిపార్ట్మెంట్ హనుమకొండ జిల్లా చైర్మన్ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి19:

హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గా నియమితులైన గొర్రె మహేందర్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు అనంతరం వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్యకుమార్ కోతుల నడుమ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిలుముల వినోద్ కుమార్ యూత్ కాంగ్రెస్ నాయకులు మైస ప్రశాంత్ అల్లకొండ బాలస్వామి బెస్ట్ వాయిస్ రిపోర్టర్ చిలుముల ప్రమోద్ ఎం ఎన్ న్యూస్ హుస్నాబాద్ ప్రతినిధి బొంకూరి వంశీ తదితరులు పాల్గొన్నారు....

# వ్యవసాయ కూలీలను,పేదలను మోసం చేయడం పాలకులకు పరిపాటిగా మారింది

### -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ




యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.19)జనసముద్రం న్యూస్ భువనగిరి:–కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో గెలవడానికి వ్యవసాయ కూలీలకు,పేదలకు అనేక వాగ్దానాలు ఇచ్చి,సంక్షేమ పథకాలు ప్రకటించి ఎన్నికల్లో గెలిచిన తర్వాత వాటిని అమలు చేయకుండా కూలీలను,పేదలను మోసం చేయడం పాలకులకు పరిపాటిగా మారిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ విమర్శించినారు. బుధవారం రోజున స్థానిక సుందరయ్య భవన్,భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం,వారి అభివృద్ధి కోసం పాటుపడతామని చెప్పి మొన్న ప్రకటించిన బడ్జెట్లో సంక్షేమ రంగంతో పాటు,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూడా నిధులు తగ్గించారని అన్నారు.ఉపాధి హామీకి 2.5 లక్షల వేల కోట్ల రూపాయలు కేటాయించవలసి ఉంటే కేవలం 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు.ఇప్పటికే దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పెద్ద ఎత్తున కూలీలను తగ్గిస్తూ పనులు కలిపించడం లేదని,చేసిన పనికి వారం వారం వేతనాలు కూడా ఇవ్వడం లేదని అన్నారు.ఇప్పటికైనా తగిన నిధులు కేటాయించాలని,సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు,పట్టణ కేంద్రాలలో ఉపాధి హామీని అమలు చేస్తామని, ఇండ్లు,రేషన్ కార్డులు,పెన్షన్లు,దళితులకు 12 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన హామీని అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని సూచించారు.వ్యవసాయ కూలీలు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ వెంటనే ఉపాధి హామీ పనులు ప్రారంభించి పని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని నర్సింహ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు,జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జూకంటి పౌల్,జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,బోయ యాదయ్య,కొండపురం యాదగిరి,మానె సాలయ్య,రాపోతు పద్మ ,జాలపు లక్ష్మి ,చక్కిల్ల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# “మనువాదుల గుండెల్లో సింహ స్వప్నం”

### “మూల భారతీయుడు, బహుజన పాలకుడు, గొప్ప మానవతావాది చత్రపతి శివాజీ మహరాజ్”

### బర్రె జహంగీర్ భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్.



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –మూల భారతీయుడు, మనువాదుల గుండెల్లో సింహ స్వప్నం, బహుజన పాలకుడు, గొప్ప మానవతావాది చత్రపతి శివాజీ మహరాజ్ అని బర్రె జహంగీర్ భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ అన్నారు.ఈరోజు చత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులతో కలిసి భువనగిరి పట్టణంలో చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శూద్ర కులములో జన్మించిన శివాజీ పదహారేళ్ల వయసులోనే తన నైపుణ్యంతో యోధునిగా అనేక యుద్ధాలలో విజయకేతనం ఎగురవేసి మరాఠా సామ్రాజ్యాన్ని నిర్మించారని అన్నారు.తనపాలనలో కుల, మతాలకు అతీతంగా భాగస్వామ్యం కల్పించారని తన సైన్యంలో సైతం మూడవవంతు ముస్లీమ్ సోదరులను నియమించారని అన్నారు.తను మరాఠా సామ్రాజ్యానికి చక్రవర్తి అవ్వడం ఏమాత్రం ఇష్టంలేని బ్రాహ్మణీయ మనువాదులు పట్టాభిషేకనికి కూడా ఆటంకాలు సృష్టిటించి సహకరించలేదన్నారు.చివరకు ఒకబ్రాహ్మణ పురోహితుడుతన ఎడమకాలి బ్రోటన వేలితో తిలకం దిద్ది అవమానించారని అన్నారు.చత్రపతి శివాజీ మహరాజ్ తన సామ్రాజ్యంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, మహిళల పట్ల గౌరవంతో ఉండాలని కోరుకునేవారని అలాంటి మహనీయుని ఆశయాల స్ఫూర్తితో మానవతవాదాన్ని బలోపేతం చేయడానికి అందరం పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, పడిగెల ప్రదీప్, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బర్రె నరేష్, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా ఇంచార్జి బానోతు భాస్కర్ నాయక్, పాశం శివానంద్, బట్టు మహేందర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో శృంగేరి పీఠం వేద పండితులతో నవ చండి హెూమం పారాయణం



జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో ఈరోజు శృంగేరి పీఠం కర్ణాటక చెందిన వేద పండితులు సునీల్ కంటి శర్మ వారి బృందం చేతులమీదుగా నవ చండీ హెూమం పారాయణం ఘనంగా నిర్వహించడం జరిగింది పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన జాలిగం మౌనిక విగ్నేష్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దైవ కార్య సోమేశ్వర ఆలయ చైర్మన్ శ్రీ కొల్లూరి రాజు గారి పర్యవేక్షణలో జరిగింది లోక కళ్యాణార్థం భువనగిరి పట్టణ సుభిక్షం కోసం నిర్వహించిన ఈ నవ చండీ హెూమం పారాయణం లో కర్ణాటక రాష్ట్రంలోని శృంగేరి పీఠానికి చెందిన వేద పండితులు పాల్గొని వేదమంత్రోచరణలతో ప్రత్యేక పూజలు మంత్రాలతో జపాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నిర్వాహకులు జాలిగం మౌనిక విగ్నేష్ లు మాట్లాడుతూ భువనగిరి పట్టణ సుభిక్షం కోసం లోకకళ్యాణార్థం కోసం ఈ మహాత్కార కార్యక్రమం దైవకార్యం నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని కర్ణాటక రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక శృంగేరి పీఠం వారు వారి విలువైన సమయాన్ని భువనగిరి పట్టణానికి ఇచ్చి ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని పచ్చల కట్ట సోమేశ్వరుని ఆశీస్సులతో బోనగిరి పట్టణం అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలతో వెలుగొందాలని ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన పచ్చలకట్ట సోమేశ్వర ఆలయ చైర్మన్ మరియు సభ్యులు సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు ప్రధాన పూజారి కప్పగంతుల నాగరాజు శర్మ మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మరియు దేవరకొండ నరసింహ చారి, భాషబోయున రాజేష్, రత్తపురం శ్రీశైలం, వడిచర్ల శరత్ ,దర్గాయి దేవేందర్, గాలిగం శివ కిషోర్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ అందుకున్న జబర్దస్త్ రాజమౌళికి ఘనసన్మానం

### పెరుమాండ్ల జగన్నాథం భవన్,



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 19మహబూబాబాద్.గౌరవ డాక్టరేట్ అందుకున్న జబర్దస్త్ రాజమౌళిని పురప్రముఖులు, అభిమానులు ఘనంగా సన్మానించారు. బుదవారంనాడు స్థానిక పెరుమాండ్ల జగన్నాథం భవన్ లో జర్నలిస్ట్ గుండెల రాజు సారధ్యంలో కొమిరె సాకి అధ్యక్షతన ఈకార్యక్రమం జరిగింది. ముఖ అతిధిగా హాజరైన ప్రముఖ సినీ సంగీత దర్శకుడు బోలెశావలి మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన గడ్డం రాజమౌళి సక్సెస్ కు మారుపేరుగా నిలిచారన్నారు. ఎక్కడో మారుమూల జంగిలిగొండ గ్రామం నుండి అంచెలంచెలుగా ఎదిగి వెండితెరపై నవ్వుల జల్లు కురిపిస్తున్న రాజమౌళికి గౌరవ డాక్టరేట్ రావడం ఒక కళాకారునికి దక్కిన అరుదైన గౌరవం అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి దేవరం ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తనజీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మొక్కవోని దీక్షతో వెండితెరపై నటునిగా రాణించడం గొప్పవిషయమన్నాడు.నటునిగానే కాకుండా ఎంతోంది నిరుపేదలకు సహాయసహకారాలు అందిస్తూ తన ఉదారతను చాటుకున్న మంచి మనిషి అని ప్రశంసించాడు. తన అభినయంతో నవ్వులు పూయించే రాజమౌళి ఎంతోమంది కళాకారులకు స్ఫూర్తిగా నిలిచారన్నాడు.సిపిఎం నాయకుడు సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ గడ్డం రాజమౌళి మానుకోట కళారంగానికే మకుటాయమానంగా నిలిచారన్నాడు. బుల్లితెరనుండి వెండితెరపై తన హాస్య నటనా ప్రావీణ్యంతో మన ప్రాంతానికి గొప్ప పేరు, గుర్తింపు తెచ్చాడన్నారు.సిపిఐ నాయకులు విజయ్ సారధి మాట్లాడుతూ మారుమూల పల్లెనుండి టాలీవుడ్ లో గొప్ప క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణిస్తున్న గడ్డం రాజమౌళికి మున్ముందు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ నటుని అవార్డు రావాలని ఆకాంక్షించారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ డా. పాల్వాయి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జబర్దస్త్ రాజమౌళిని గతంలోనే మున్సిపాలిటీ బ్రాండ్ అంబాసిడర్ గా నియమించుకున్నామన్నాడు. ఎన్నో ప్రజాయుత చైతన్య కార్యక్రమాలు నిర్వహించి రాజమౌళి సందేశం ద్వారా సమాజమార్పుకు నాంది పలికామన్నారు.అనంతరం తెలంగాణ సాంస్కృతిక సారథి రాష్ట్ర అధ్యక్షుడు కొమిరె వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమ ఆద్యంతం ధూండాం పాటలతో హెూరెత్తించారు. స్నేహితులు, అభిమానులు గడ్డం రాజమౌళి దంపతులను గజమాలతో సత్కరించి శాలువాలతో జ్ఞాపికలు అందించి ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా అజయ్ సారధి, శంతన్ రామరాజు, కూతురు సత్యనారాయణ, గిద్దె రాం నర్సయ్య, బండ వెంకన్న, కంబాలాపల్లి సత్యనారాయణ, డా. పరికిపండ్ల అశోక్, జానీ, ఐలేష్ తో కళాకారులు పాల్గొన్నారు.

# రహీంఖాన్ గూడలో నూతన శివాలయ విగ్రహ ప్రతిష్ట

### -ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ ( అన్నవరం ) గ్రామంలో నూతన శివాలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ పూజ అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి గుడి నిర్మాణానకి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో తూపల్లి రవి కుమార్ రెడ్డి,మంచాల రవి కుమార్,తాళ్ళ శ్రీనివాస్ గౌడ్,నోముల రామ్ రెడ్డి,మక్తల శ్రీశైలం గౌడ్,రావుల నవీన్ కుమార్,కాసుల రఘు గౌడ్,మంచాల కుమార్,మంచాల నరహరి,పంజాల బాలరాజ్,పంజాల భుజంగా రావు,కాటమయ్య గౌడ్ పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ గౌస్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన టిజేయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.19)

జనసముద్రం న్యూస్ రామన్నపేట మండలానికి చెందిన ప్రజాపక్షం రిపోర్టర్ మొహమ్మద్ గౌస్ ఇటీవల గుండెపోటుతో స్వర్గస్తులయ్యారు.బుధవారం రోజున వారి ఇంటికి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వెళ్లి కలిసి వారి కుటుంబ సభ్యులును పరమార్శించి,మనోధైర్యాన్ని కల్పిస్తూ రూ.5000/-వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని,రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్ట్ కుటుంబాన్ని ఆదుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఎటల్లి శ్రీనివాస్,కుకుడాలా మహేందర్ రెడ్డి,లవణం ఉపేందర్,బత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన జూపల్లి

జనసముద్రం న్యూస్. అశ్వరావుపేట .ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి జన్మదినం సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్ బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఖమ్మం ఎంపీగా ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లి సమాజ అభివృద్ధి తోడ్పడాలన్నారు. మీ నాయకత్వం ఇంకా అనేక మందికి మార్గదర్శకంగా నిలవాల అన్నారు. ఈ. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మ రాంబాబు. చిన్నంశెట్టి సత్యనారాయణ. సుంకవల్లి వీరభద్రరావు. జూపల్లి ప్రమోద్. బండారి శ్రీనివాసరావు. అల్లాడి వెంకట రామారావు. కర్ణాటీ నాగేశ్వరరావు. నక్క జయ. అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కుల గణన విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సి.సి.ఎల్స్ మంజూరు చేయాలి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19

మహబూబాబాద్ జిల్లాలోకులగణన విధుల్లో పాల్గొన్నటువంటి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సెలవు దినాల్లో పనిచేసినందుకు సీ.సీ.ఎల్స్ మంజూరు చేయాలని గౌరవ మానుకోట జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి గారికి తపస్ ఆధ్వర్యంలో ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంజిరాల నాగరాజు, గుడిబోయిన గోపికృష్ణ పాల్గొన్నారు.





## శివాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.19)జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ ( అన్నవరం ) లో గల శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శివాలయం పునర్నిర్మాణము మరియు విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొని దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్,ఆర్యవైశ్య జిల్లా మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు గాదె కవిత రెడ్డి,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మంచాల రవికుమార్,అలయ కమిటీ చైర్మన్ పంజాల విజయ్ కుమార్ గౌడ్,సీనియర్ నాయకులు పిట్టల అశోక్,మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొంతం భాస్కర్ గౌడ్,గుంటుపల్లి లక్ష్మీనారాయణ,గొర్రెల మేకల పెంపకం మండల అధ్యక్షులు సోమ్ రమేష్,ఎర్ర శేఖర్ రెడ్డి,గ్రామ ప్రజలు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేర శాతం తగ్గింపుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పని చేస్తున్నం, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో లో ఉండాలి**

**ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్.ఐపిఎస్**

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్**








మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 19

మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అందరూ పోలీస్ అధికారులతో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారీగా నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు విలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిఎస్పీలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి, వారి పనితీరు సమీక్షిం చాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిం చుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు.రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరు కోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలను మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబు దారీతనంతో ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రో లింగ్ ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలోనే పని చేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు.మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించారు.

# మంత్రి శ్రీధర్ బాబుని కలిసి వినతి పత్రం అందజేసిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్

**గురుకుల కళాశాల భూమికి రక్షణ కల్పించాలి**

**-ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.19)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్లా శ్రీధర్ బాబుని ఆయన నివాసంలో కలిసి ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని గురుకుల కళాశాల మైదానం 26 ఎకరాల భూమికి రక్షణ కల్పిస్తూ కేజీ టు పీజీ కళాశాల ఏర్పాటు చేయాలనీ కోరుతూ వినతి పత్రం అందజేసిన మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మునిసిపాలిటీ పరిధిలో గల గురుకుల్ కాలేజీ సంబంధిత 26ఎకరాల భూమిలో కేజీ టు పీజీ కళాశాల కావాలని గతంలో కొందరు నాయకుల అందదండలతో 15 సంవత్సరల క్రితం రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకొని అక్కడ దాదాపు 2 ఎకరాల భూమిని కబ్జా చేశారాని కావున గురుకుల కళాశాల భూమికి రక్షణ కల్పించాలని కోరడంతో వేంటనే స్పందించి,సంబంధిత కలెక్టర్ కి అతి త్వరగా గురుకుల్ కళాశాల భూమి సంరక్షణకి చర్యలు తీసుకుంటామని తెలుపుతూ గురువారం రోజు కలెక్టర్ తో కలిసి సమస్య మళ్ళీ ఒకసారి వివరించమని తెలుపుతూ కేజీ టు



పీజీ కళాశాల త్వరగా ఏర్పాటు చేసేందుకు ఇట్టి విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా అని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపోలా మల్లేష్,యూత్కాంగ్రెస్అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,నాయకులు కడుపోలా రాజు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ జిల్లాలో పట్టణంలోని శ్రీ సాయి, జగదాంబ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కె.వీరబ్రహ్మాచారి ఆకస్మికంగా తనిఖీ చేశారు,

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 19

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఈ సందర్భంగా ఆయన రైస్ మిల్లులోని రికార్డులను పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన జిల్లా లక్ష్యం ప్రకారం కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీలను షెడ్యూల్ ద్వారా వెంటనే చేయాలన్నారు,ఖరీఫ్ 2024 -25 కు సంబంధించి సీఎంఆర్ లక్ష్యాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వేగంగా చేయాలని మిల్లర్లను ఆదేశించారు, మిల్లులకు సంబంధించి పూర్తి వివరాల రికార్డులను క్రమం తప్పకుండా నమోదు చేసుకోవాలన్నారు, జిల్లా యంత్రాంగం సంబంధిత శాఖలు నిత్యం రైస్ మిల్లులను తనిఖీలు నిర్వహిస్తామని ఇట్టి విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు,ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.



## పనులను త్వరిత గతిన చేపట్టి షాదీఖానా భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి.

కొడంగల్ మండల్ ఫిబ్రవరి 19 జన సముద్రం న్యూస్.

ఎస్ బీ. గుల్షన్, ఎంఐఎం పార్టీ కొడంగల్ తాలూకా నియోజకవర్గ అధ్యక్షులు. కొడంగల్ పట్టణంలో శిథిలావస్థలో ఉన్న షాదీఖానా (ఉర్దూ ఘర్) నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం హర్షనీయం.షాదీఖానా శిథిలావస్థలో ఉండటం తో ప్రయివేట్ ఫంక్షన్ హాల్ ల లో పెళ్లిలు, శుభ కార్యాలు నిర్వహించేందుకు ఆర్థిక స్థోమత లేని పేద ముస్లిం లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే వారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి చొరవ తో ఈ నెల 5న రూ. 2.50 కోట్లు మంజూరు చేయడం సంతోషదాయకం.పనులను త్వరిత గతిన చేపట్టి షాదీఖానా భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో ఎండీ.సర్తజ్ హుస్సేన్, షేక్ రోమన్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.అజర్, ఎండీ.షానావజ్ హుస్సేన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి పాల్గొన్నారు.



## నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి.

కొడంగల్ మండల్ ఫిబ్రవరి 19 జన సముద్రం న్యూస్.

ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధిలో తనదైన పాత్రను పోషించాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కొడంగల్ మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామంలో శివాజీ నూతన విగ్రహ ప్రతిష్టా పన లో ఆయన పాల్గొని మాట్లాడారు. శివాజీ మహారాజ్ ఏ ఒక్క కులానికి, లేదా సంఘానికి చెందిన వ్యక్తి కాదని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాల్సిన గొప్ప రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్, నాయకులు మధు యాదవ్, ఎరన్పల్లి శ్రీనివాస్, విజయ్, రాహుల్ యాదవ్, అంజి, కోట్ల యాదగిరి, విష్ణు వర్ధన్ రెడ్డి, కోట్ల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ నిర్మించాల్సిన చోట ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని ఆందోళన

**పనులను అడ్డుకున్న బీసీ కాలనీవాసులు**

**డ్రైనేజీ నిర్మించకపోతే తమ ఇండ్లలోకి వరద నీరు వస్తుందని ఆవేదన**

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19:డ్రైనేజీ నిర్మించాల్సిన చోట ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని,దీంతో వర్షపు నీరు తమ ఇండ్లలోకి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ కొండపూర్ గ్రామానికి చెందిన బీసీ కాలనీ ప్రజలు బుధవారం ప్రహరీ గోడ నిర్మాణం పనులను అడ్డుకున్నారు.వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలోని 10వ వార్డులో గల బీసీ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించేందుకుగాను ప్రభుత్వం 4లక్షల 20వేల రూపాయలను మంజూరు చేసింది.డ్రైనేజీ నిర్మాణం కోసం వదిలిపెట్టిన స్థలంలో ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని, ప్రహరీ గోడ నిర్మిస్తే డ్రైనేజీ గుండా వెళ్లాల్సిన నీరు తమ ఇండ్లలోకి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని బీసీ కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిసి రోడ్డుపైనే గుంతలు తీసి ప్రహరి గోడ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని,దాంతో తాము తీవ్రంగా నష్టపోతామని వారు తెలిపారు.తమకు న్యాయం చేయాలని పనులను అడ్డుకుంటే తమను అధికారులు, కాంట్రాక్టర్లు కలిసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దరిపెల్లి మహేందర్, పులవేణి ధర్మరాజు,దరిపల్లి బాలయ్య,పులవేణి గణేష్,బుర్ర గంగయ్య, మండల సంపత్,మండల లచ్చవ్వ,దరిపెల్లి కనుకయ్య, దరిపెల్లి పద్మ,దరిపెల్లి భాగ్యవ్వలు ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి విషయంపై పంచాయతీరాజ్ ఏఈ నిరంజన్ ను వివరణ కోరగా పాఠశాల వద్దకు వెళ్లి పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తుంది.

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19

విద్యా రంగ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలోని బుధవారం రోజున ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజన నాణ్యత, నిత్యావసరాల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో కనీస మౌళిక వసతులైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, శౌచాలయాలు, ప్రహరీగోడ ఏర్పాట్లతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ డైట్ చార్జీలను పెంచి నూతన మెనును అమలు చేస్తుందని తెలిపారు. నూతన మెను ప్రకారం విద్యార్థులకు తక్షణమే పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని తెలిపారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు పాఠ్యాంశాలను పూర్తి చేసి సిద్ధం ఉండాలని, జిల్లాలో 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, మార్చి 21వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతిలో విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించి విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు,

జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 19: జైపూర్ మండలంలో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జైపూర్ ఎస్సై శ్రీధర్ అన్నారు , జైపూర్ మండలంలోని వేలాల, కిష్టాపూర్, కుందారం, శివరం గ్రామాలకు చెందిన ఏ గోలపు దుర్గ గౌడ్, తాడ్వాయి మునీందర్ రెడ్డి, సిరి శెట్టి సంతోష్, నక్క మల్లేష్ అనే వ్యక్తులు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా గోదావరి నది నుండి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నందున కేసు నమోదు చేసినట్టు జైపూర్ ఎస్సైశ్రీధర్ తెలిపారు



## అక్రమ ఇసుక రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాచలం మరియు నాగారం(పాల్వంచ) వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టులతో పాటు చర్ల మండలంలోని మొగళ్లపల్లి,వీరాపురం,చింతకుంట ఇసుక ర్యాంపులను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.





## శ్రీ అన్నపూర్ణ దేవి సహిత విశ్వనాథ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

**- ముఖ్యఅతిథులుగా పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ అజయ్ యాదవ్**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.19)జనసముద్రం న్యూస్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కేశవ నగర్ కాలనీలో శ్రీ అన్నపూర్ణ దేవి సహిత విశ్వనాథ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో కాలనీ కమిటి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి,తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలతో టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్,తోటకూర అజయ్ యాదవ్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్ల పై అవగాహన సదస్సు

జన సముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 19: జైపూర్ మండలం లోని గంగిపల్లె గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పై అవగాహన సదస్సు నిర్వహించారు. మంచిర్యాల జిల్లా హౌసింగ్ డిపార్ట్మెంట్ డి ఈ మునిందర్, ఎఈ లియాకత్ అలి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇండ్ల నిర్మాణాన్ని వివరించారు.ఒక బెడ్ రూం, కిచెన్, హాల్,అటాచ్డ్ బాత్రూం,మరుగుదొడ్డి నిర్మాణం చేసుకోవచ్చుని,ఖచ్చితంగా కాంక్రీట్ స్లాబ్ మాత్రమే నిర్మించుకోవాలని సూచించారు. ఒకరికి 5లక్షల చొప్పున ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగిపల్లె గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆరెల్లి సత్య నారాయణ,గ్రామ పంచాయితీ సిబ్బంది,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు పాల్గొన్నారు.



## శ్రీ దేవి సడాలమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**- ఆదివాసి సాంప్రదాయాలతో ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు.**

జనసముద్రం న్యూస్, పినపాక,ఫిబ్రవరి 19.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం,పినపాక గ్రామంలో సంక కుటుంబ సభ్యులు, వడియాల వారి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న శ్రీ దేవి సడాలమ్మ తల్లి జాతర మహోత్సవానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం శ్రీ దేవి సడాలమ్మ తల్లి గద్దెలకు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పినపాక గ్రామంలో సంక, వడియాల వారి కుటుంబ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ దేవి సడాలమ్మ తల్లి జాతరలో పాల్గొని సడాలమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు. సడాలమ్మా తల్లి దీవెనలు పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథ%శీ%, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, పినపాక శ్రీ దేవి సడాలమ్మా తల్లి ఆలయ కమిటీ సభ్యులు, ఆదివాసి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## చిగురుమామిడి లో శివాజీ జయంతి

చిగురు మామిడి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19:

చిగురుమామిడి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పాలాభిషేకం జరిపి పూలమాలలతో జయంతి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చెరుకు అభిషేక్, బెజ్జంకి లక్ష్మణ్, శ్రీరామోజు రాజ్ కుమార్, పెనుకుల తిరుపతి, వడ్లూరి నరేష్, కుతాడి కొమురయ్య, కాశవేణి రాజు, జీల రాజు, పూదరి సాయి, నిలుగొండ కిషన్, పోలు శ్రీనివాస్, లోకిని శ్రీనివాస్, సందీప్, అరవింద్, పెనుకుల సాయికిరణ్, కార్తీక్, కాశవేనీ అభిరామ్, చెరుకు అజయ్, వంగ అజయ్, ఆదిత్య, రాహుల్, దయ్యాల సునీల్, చౌదరి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు



## కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా ఉంది - నిమ్మల వెంకన్న.

జనసముద్రం న్యూస్ , పినపాక, ఫిబ్రవరి 19.కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నులకు, కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మండిపడ్డారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని బయ్యారం క్రాస్ రోడ్ నందు బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ జీఎస్టీ చెల్లిస్తున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలకు వ్యతిరేకంగా ఉందని, వ్యవసాయ రైతాంగానికి, నిరుద్యోగులకు బడ్జెట్లో నామమాత్ర కేటాయింపులే ఉన్నాయని,దేశంలో పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడం కోసం బడ్జెట్ రూపొందించలేదని ఆరోపించారు. బడ్జెట్లో తెలంగాణ విభజన హామీ కేటాయింపులు లేవని, జాతీయ గ్రామీణ ఉపాధి పనులను సంవత్సరానికి 200 రోజులకు పెంచుతూ, కూలిని రూ.600 లు చెల్లించే విధంగా బడ్జెట్ రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో కుల గణన సమీక్షా సమావేశం

**- ముఖ్యఅతిథులుగా పాల్గొన్న తెలంగాణ బీసీ కమిషన్ సభ్యురాలు భాగ్యలక్ష్మి,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.19)జనసముద్రం న్యూస్ బోడుప్పల్:-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణనలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆద్వర్యంలో కుల గణన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మీ,టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం కాలనీలలో పర్యటించి గతంలో సర్వేలో పాల్గొనని వారి ఇండ్లకు వెళ్ళి సర్వే చేసి వివరాలను వ్రాసుకున్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహ్మారెడ్డి,బోడుప్పల్ నగర పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా,మాజీ కార్పొరేటర్ చీరాల నర్సింహ్మా,నాయకులు దానగళ్ళ యాదగిరి,ఆసర్ల బీరప్పు,అధికారులు పాల్గొన్నారు.



## వరకట్నాన్ని నిషేధించండి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షులు భారత్ చవాన్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19

వరకట్నాన్ని నిషేధించండి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యాల నిర్వహణ అధ్యక్షులు భరత్ చవాన్ తండావాసులకు తెలియజేశారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిన గ్రామాలు ఉట్నూరు మండలంలోని సామా నాయక్ తండా, శంకర్ తండా, హస్నాపూర్ తండా లంబాడి ప్రజలు.గ్రామ సభలో తీర్మానించి వరకట్నాన్ని పూర్తిగా నిషేధించిన తండా ప్రజలు. ఫ్రీ వెడ్డింగ్ షూటింగులు కొత్తగా, హల్దీబికార్యక్రమము, డీజే సౌండ్ సిస్టం లను లంబాడి కుల పెద్దలు నాయక్ కరో భారీ డావ్ మహా నాయక్ మండలి చేసిన తీర్మానాలు సంస్కృతి సంప్రదాయాలు కాపాడి అధిక ఖర్చులు తగ్గించడానికి విధించిన నిషేధం విషయం మనకందరికీ తెలిసిందే . హస్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని తండాల ప్రజలు మంగళవారం రాత్రి వరకట్నం పై చర్చించి ఏకగ్రీవంగా వరకటన్నాన్నినిషేధించారు. ఇకపై కట్నం ఇవ్వడం గానీతీసుకోవడం గానీ చెయ్య వద్దని తండా ప్రజలు,పెద్దలు తీర్మానించడంబి జరిగింది.ఒకవేళ ఎవరైనా కట్నం తీసుకొంటే తండా,కుల భహిష్కరణ చేయాలని తీర్మానించారు.మంగళవారం జరిగిన సాడి, కార్యక్రమాన్ని సాంప్రదాయ ప్రకారంనిర్వహించామని హల్దీ ఫంక్షన్, ప్రీ-వెడ్డింగ్ షూటింగ్ చేయలేదనితండా ప్రజలు తెలిపారు.రాష్ట్రం లో ఉన్న ప్రతి తండా ప్రజలు ఈ అంశాలన్నింటినీ గమనించాలని, అమలు చేయాలన్నారు. అని ఆయన తండావాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## కర్లపూడి రాజరత్నం మనవరాలు పుట్టినరోజు వేడుక లో విచ్చేసిన ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 19

చింతలపూడి లో కర్లపూడి రాజారత్నం -నిర్మల మనుమరాలు కర్లపూడి సహస్ర మెదటి పుట్టినరోజు వేడుక కు హాజరై చిరంజీవి ని దీవించిన శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు.



## ప్రగడవరం టిడిపి గ్రామ కమిటీ

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 19

చింతలపూడి లయన్స్ క్లబ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మెట్టపల్లి హరి కృష్ణ ప్రసాద్ - ప్రతిమ ల వివాహ మహెూత్సవ వేడుకకు హాజరై మూడు ముళ్లబంధం తో ఒక్కటైన వధూవరులను ఆశీర్వదించిన . ప్రగడవరం టిడిపి గ్రామ కమిటీ నాయకులు

## అరవ శ్రీధర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గంధం మల్లయ్య

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 19, వెల్దుర్తి. రైల్వే కోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ కి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య తన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీధర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయన కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాను అని అన్నారు.



## కృష్ణా - గుంటూరు జిల్లాల ఉమ్మడి ఎంఎల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించండి : ఆర్.కృష్ణ చౌదరి





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 19, వెల్దుర్తి.

ఈనెల 27వ తేదీన జరిగే ఎంఎల్సీ ఎన్నికల్లో కృష్ణా - గుంటూరు జిల్లాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని మీ అమూల్యమైన ఓటు ను '1' గుర్తు పై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు రాయంకుల కృష్ణ చౌదరి అదే గ్రామానికి చెందిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల ను బుధవారం అభ్యర్థించటం జరిగింది. ఈ కార్యక్రమంలో 147వ బూత్ ఇంచార్జ్ ఆర్.వెంకట్రావు, నలబోతుల వీరయ్య పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 13నుండి 16వ తేదీ వరకు ఔరంగాబాద్ లో జరిగిన జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు

### - ఏపీ టీం తరుపున మాచర్ల కు చెందిన సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపిక

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 19, మాచర్ల.

68వ జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలు ఫిబ్రవరి 13వ తారీకు నుండి 16వ తారీకు వరకు ఔరంగాబాద్ లో జరిగినవి. ఈ యొక్క పోటీల్లో ఆంధ్రప్రదేశ్ టీంకు మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మత్తే భూపేంద్ర కుమార్, మత్తే విజయలక్ష్మి ఎంపికైనారు. వీరు ఆంధ్రప్రదేశ్ జట్టు జాతీయస్థాయి లో రాణించడంలో కీలకపాత్ర పోషించారు, ఈ సందర్భంగా అద్భుత ప్రతిభ కనబరిచి, జట్టు విజయంలో ప్రధాన పాత్ర వహించిన, విద్యార్థులు భూపేంద్ర కుమార్ మరియు విజయలక్ష్మి లను సెయింట్ ఆన్స్ ప్రిన్సిపల్ సిస్టర్ మరియ సుజాత గారు పాఠశాల ఆవరణములో ప్రత్యేక అభినందన సభ ఏర్పాటుచేసి విద్యార్థులను అభినందించినారు. ఈ సందర్భంగా సిస్టర్ మరియ సుజాత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటలలో కూడా బాగా రాణించి దేశానికి ,రాష్ట్రానికి , తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించినారు. ఇంకా ఇలాంటివి ఎన్నో అంతర్జాతీయ పోటీల్లో ఆడాలని ఈ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించినారు. ఈ యొక్క కార్యక్రమంలో సిస్టర్ శ్వేత, పి ఇ టీ లు కుమార్,ప్రతాప్ మరియు ఉపాధ్యాయులు సంతోష్,వెంకట్,రత్న ప్రకాష్,వినేష్, ప్రసాద్, కొండలు, నాగేశ్వర రావు, ప్రేమ్,మెర్సీ , సబిత,మధురవాణి,అనుషా ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థి,విద్యార్థినులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించడంలో అధికారులు తీవ్ర విఫలం

**అధికారులపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి**

**ఎన్టీఆర్ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించండి**

**బాబా శతజయంతి ఉత్సవాలకు నాటికి అత్యంత సుందరీకరణ పట్టణంగా పుట్టపర్తి నీ తయారుచేయాలి**

**ప్రభుత్వ 20 సూత్రాల కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి.**



పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, ఫిబ్రవరి 19:-

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో ప్రభుత్వ అధికారులు ప్రత్యేక దృష్టి సాధించడం లేదని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వ అధికారులపై అసంతృప్తిని వ్యక్తం చేశారు.సత్య సాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ చేతన్ అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వ 20 సూత్రాల కమిటీ రాష్ట్ర చైర్మన్ లంక దినకర్ అధ్యక్షతన జిల్లా అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని,వీటిని క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు సక్రమంగా అందే విధంగా స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రభుత్వ అధికారులు తీవ్రంగా విఫలమయ్యారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా కొత్తచెరువు మండల కేంద్రము లో ఎన్టీఆర్ కాలనీలో నివాసమున్న పేదలకు సరైన మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి త్రాగునీరు రోడ్లు డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుపోయారు.పుట్టపర్తి మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వీటికి శాశ్వత నివారణ కోసం అండర్ డ్రైనేజీ నిర్మాణమే పరిష్కార మార్గమని తెలిపారు.అదేవిధంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో త్రాగునీటి శాశ్వత పరిష్కారానికి గత టిడిపి హయంలో 138 కోట్లతో మంజూరైన సమగ్ర త్రాగునీటి పథకాన్ని పునరుద్ధరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాలను రాష్ట్ర పండుగ నిర్వహించే అవకాశం ఉందని దేశ విదేశాల నుంచి పది లక్షల మంది భక్తులు పుట్టపర్తికి విచ్చేస్తారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అందుకు తగిన ఏర్పాట్లు ప్రభుత్వం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు ఇప్పటినుంచే ఆయా శాఖల జిల్లా అధికారులు తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కోరారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రాంతాన్ని అత్యంత సుందరీ కరణ నగరంగా తీర్చిదిద్దే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకొచ్చేలా జిల్లా అధికారులు తగిన నివేదికలు ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని కోరారు.టూరిజం సర్క్యూట్ లో భాగంగా ప్రసాద్ స్కీం కింద 6 కోట్లతో చత్రపతి నది సుందరీకరణ తోపాటు విద్యుత్ దీపాకలంకరణ చేపట్టే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్టు ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఈ నిధులను సకాలంలో మంజూరు చేసి బాబా శతజయంతోత్సవాలను అత్యంత వైభవంగా ప్రభుత్వం నిర్వహించేలా చూడాలని కోరారు.చిత్రావతి నదీ పరివాహక ప్రాంతాల్లో చుట్టుపక్కల గట్లను పటిష్టం చేస్తూ నది ఇరువైపులా స్నానపు గాట్లను ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూ రెడ్డి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రస్తావించిన అంశాలు ఎంతో ముఖ్యమైనవని వాటి పరిష్కారాం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పళ్ళు జరిగాయల చూస్తామనీ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు.

## గ్రామీణ ప్రాంతంలో అర్హులైన ప్రతి ఒక్కరికి 3 సెంట్లు నివాస స్థలాన్ని కేటాయించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప




ఎన్ పి కుంట, జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 19:- అర్హులైన ప్రతి ఒక్కరికి 3 సెంట్లు నివాస స్థలాన్ని కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప,డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి అంజన్ బాబు లు తెలిపారు.సిపిఐ జిల్లా సమితి,వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు మేరకు సిపిఐ మండల కార్యదర్శి జి రమణ ఆధ్వర్యంలో పేదలకు ఇంటి స్థలాలు,పక్కా గృహాలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయాలని అర్జీలు స్వీకరించే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి.బి కదిరప్ప మాట్లాడుతూ గ్రామాలలో చాలామంది పేదలు స్థలాలు లేక ఇంటి నిర్మాణినికి లబ్ధిదారుల దగ్గర నగదు లేక ప్రభుత్వం ఇచ్చే నగదు మొత్తం సరిపోక,అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు ప్రకారం నివాసానికి అనుగుణంగా ఉండే స్థలాలు ఎంపిక చేసి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలతో పాటు కంకర,సిమెంట్,ఇనుము తదితర సామాగ్రిని ఉచితంగా పేదలకు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు.అలాగే సిపిఐ ఆధ్వర్యంలో మార్చి 3న కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు మహా ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి,సత్యసాయి జిల్లా గౌరవ మహిళా కార్యదర్శి ఆదిలక్ష్మమ్మ,కార్మిక సంఘం సీనియర్ నాయకులు గంగులప్ప,ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శేషం మహేంద్ర,జిల్లా నాయకులు రమణ,సీపీఐ నాయకులు అమీర్,ఈశ్వరయ్య,శ్రీరాములు నాయుడు,ఫక్రుద్దీన్,రమణమ్మ,శివమ్మ ఉమాశంకర్ తదితర కామ్రేడ్లు,ప్రజలు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిగూడెం గ్రామం లో నాటు సారాయి స్థావరాలు పై ఎక్సైజ్ పోలీస్ దాడిలు



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 19చింతలపూడి ప్రొహిబిషన్ %ఉ% ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామం లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా నాగిరెడ్డిగూడెం గ్రామములో ఊరు శివారు అటవీ ప్రాంతములో మరియు పాత చెరువు పుంత వద్ద (30) కేజీల బెల్లంను , ప్లాస్టిక్ డ్రమ్ లో నిల్వ ఉంచిన (300) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి , బట్టి సామాన్లు ను స్వాధీన పరచుకొని , కేసు నమోదు చేయడమైనది! దొరికిన ముడి సరుకు మరియు బెల్లపు ఊటకు సంభందించిన వ్యక్తి గురించి దర్యాప్తు కొనసాగుచున్నది!అలాగే నాగిరెడ్డిగూడెం గ్రామము లో అన్ని అనుమానిత ఇల్లు లు మరియు పాత నాటు సారాయి నేరస్తులు గురించి, పై అధికారుల సమక్షం లో తనిఖీలు నిర్వహించడమైనది!ఈ దాడులలో ఏలూరు ఏ.ఈ.ఎస్.జి.పాండురంగారావు, భీమడోలు సి.ఐ. బి.సత్యనారాయణ , ఎస్.ఐ.పి .శివధర్, ఈ.ఎస్.టి.ఎఫ్. సి.ఐ.ఆర్.సత్యవతి, ఎస్.ఐ.ఎం.డి.ఆరిఫ్ , ఏలూరు స్టేషన్ ఎస్.ఐ.వై.గౌరీ శంకర్ , స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు,అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు అలాగే ఈరోజు ఏలూరు జిల్లా నుండి వచ్చిన అన్ని బృందాల సిబ్బందితో చింతలపూడి టౌన్ లోని హెూల్సేల్ గా బెల్లం అమ్ముచున్న దుకాణాలన్నీ విస్తృతంగా తనిఖీలు చేసి వాటి యజమానులకు ప్రతి 15 రోజులు నాకు ఒకసారి చింతలపూడి ఎక్సైజ్ చేసినందుకు బెల్లం కొనుగోలు అమ్మకపు నిల్వ ల యొక్క వివరాలను స్టేషన్లో తప్పనిసరిగా సమర్పించాలని సూచించడం జరిగినది!

## నేటి నుండి దూడలకు బృసిల్లోసిస్ వ్యాధి టీకాలు



నల్లమాడ,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 19:-

నల్లమాడ మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రాల్లో మరియు పశువైద్య సిబ్బంది జాతీయ బృసీల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలు నేటి నుండి 28వ తేదీ వరకు దూడలకు బృసుల్లోసిస్ వ్యాధి టీకాలు వేయబడును,ఈ బృసీల్లోసిస్ వ్యాధి దూడలకి జీవితంలో ఒక్కసారి మాత్రమే వేయబడును మరియు ఈ వ్యాధి పశువుల నుండి మనుషులకి సోకడం వలన వందత్య సమస్యలు కలుగును కావున పాడి రైతుల వద్ద ఉన్నా ప్రతి ఆడ దూడలకు బృసుల్లోసిస్ వ్యాధి టీకాలు వేయించుకుని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాల్సిందిగా రెడ్డిపల్లి పశువైద్యాధికారి డాక్టర్ రవినాయక్ తెలియజేయడమైనది.




## నిరుద్యోగుల అభ్యున్నతికి కృషి చేస్తా పట్ట భద్రుల ఎం ఎల్ సి స్వతంత్ర అభ్యర్థి హాసన్ షరీఫ్

జనసంద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 19

పట్టభద్రులు భవిష్యత్ ఆలోచించి రానున్న ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్ సి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలీ అని పట్టభద్రుల ఎంఎల్ సి స్వతంత్ర అభ్యర్థి హాసన్ షరీఫ్ కోరారు.బుధవారం చింతలపూడి లో ఆయన పలువురు పట్ట భద్రులనూ,ముస్లిం మైనారిటీనాయకులను కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపించిన ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాల ను స్థానిక ప్రజలకి ఇచ్చేలా కృషి చేస్తాను అని,ప్రతి జిల్లాకు ఒక పూర్తి స్థాయి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ అభివృద్ధి చేస్తాను అని అన్నారు.2025 26 బడ్జెట్లో అంశాలు పరిశీలించి బడ్జెట్ కేటాయించి ఆమోదం తెలిపేలా కృషి చేస్తాను అన్నారు.ఈ సందర్భంగా హాసన్ షరీఫ్ ముస్లిం పెద్దలు ఎండీ అక్బర్ అలి,సయ్యద్ ఖాజా మొహిద్దిన్ లను కలసి మద్దతు కోరారు

## కన్న గుండెకు కట్టే మిగిల్చింది కన్నీటి గాథ?? ఉపాధ్యాయుడు తుచ్చా దేవుడు మృతి స్వగ్రామం

### పి. మాకవరంలో విశాధము??



జన సముద్రం న్యూస్ తేది 18అల్లూరి జిల్లా ఇంచార్జి కొయ్యూరు మండలం లో బాలరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నా తు చ్చా దేవుడు ఈరోజు మృతి చెందాడు,, హృదయ సంబంధ వ్యాధితో కొంతకాలం ఇబ్బంది పడుతున్నాడు. చివరికి వైద్యులు కూడా ప్రాణానికి వైద్యం వల్ల కూడా ఫలితం లేదని చేతులెత్తేసిన పరిస్థితి మృత్యువై పి. మాకవరం తన స్వగ్రామానికి చేరాడు. గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. ఉపాధ్యాయ సంఘాలు కూడా,, కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలన్నీ,, అంతిమయాత్ర కార్యక్రమాన్ని ఘనంగా జరిగించారు. స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఏ.కన్నారావు,, తోటి ఉపాధ్యాయులు పాఠశాల పిల్లలు ఆ వేదన వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న,, బంధువులు,, స్నేహితులు,,తోటి ఉపాధ్యాయులు కుటుంబాన్ని ఓదార్చి తిరిగి వాళ్ళ గృహాలకి వెళ్లారు.



## మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ ని కలిసిన బొల్లు వెంకట్రాంరెడ్డి

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19( పామిడి )

గుంతకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ని కలిసిన పామిడి మాజీ టౌన్ కన్వీనర్ బొల్లు వెంకటరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే మనకు జిమ్లి ఎన్నికలు వస్తాయి అందుకు వైఎస్ఆర్ తరుపున గ్రౌండ్ వర్క్ చేసి వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపిని అఖండ మెజారిటీతో గెలిపిద్దామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి సుధాకర్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మంచి వ్యక్తి ఆలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో పెద్దల సభకు పంపిద్దాం:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. ఫిబ్రవరి. 19. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ..గుడివాడలో ఎమ్మెల్యే రాము విస్తృత ప్రచారం శాసనమండలి ఎన్నికల్లో గుడివాడ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీను కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు అందిస్తామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.

ఉమ్మడి కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టబద్రుల కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ... గుడివాడ పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో ఎమ్మెల్యే రాము బుధవారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో లెక్చరర్లు మరియు పట్టభద్రులతో సమావేశమై... ఆలపాటి గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ.... ఆయనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఘనవిజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు.

ఈసందర్భంగా అధ్యాపకులు తమ సమస్యలను ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకురాగా... పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి విజయం ఖాయమైన అత్యధిక మెజార్టీ తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల మంచి కోసం పట్టభద్రులందరూ ఆలపాటి రాజాకు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రబాబు , వైస్ ప్రిన్సిపల్ అలియా బేగం, లెక్చరర్లు, మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# చింతలపూడి పరిధిలో ఉన్న లారీలకు ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే సొంగ కుమార్ గారికి వినతిపత్రం అందజేసిన చింతలపూడి శ్రీ ఆంజనేయ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
చింతలపూడి ఫిబ్రవరి 19

చింతలపూడిలో లారీ ఓనర్స్ అసోసియేషన్ స్థాపించి 25 సంవత్సరాలు అవుతుంది మా లారీ అసోసియేషన్ పరిధిలోఉన్నలోడ్లుమా లారీలతో మేము తోలుకుంటున్నాం ,ప్రభుత్వం ఆదేశాల మేరకు చింతలపూడి లారీ అసోసియేషన్ పరిధిలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అసోసియేషన్ తరపున రవాణా చేయుచున్నాము కానీ ఇప్పుడు మొక్కజొన్న రవాణా చెయ్ విషయంలో 15 మంది కాంట్రాక్టర్లు చింతలపూడి , లింగపాలెం పరిధిలో మొక్కజొన్న టెండర్లు వేసి చింతలపూడి , లింగపాలెం లారీలకు ఉపాధి కల్పించకుండా వేరే ప్రాంతం నుంచి లారీలను తీసుకొచ్చి ఆ లారీలను తిప్పుతున్నారు ఇలా చేయడం వలన చింతలపూడి పరిధిలో ఉన్న లారీలకు ఉపాధి కోల్పోతున్నాము.

కనుక చింతలపూడి లింగపాలెం పరిధిలో లారీలకు రవాణా ఉపాధి కల్పించాలని రవాణా రేట్లు కూడా పెంచాలని ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ కోరిన లారీ ఓనర్స్ అసోసియేషన్.

# ప్రగడవరం గ్రామ పంచాయతీ ఫాతిమాపురం లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
చింతలపూడి ఫిబ్రవరి 19

దుసుకుపోతున్న ప్రగడవరం గ్రామ కమిటి, ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు తాలూరి చంద్ర శేఖర్ రెడ్డి ( చిన్నబాబు ) ప్రగడవరం యూవ నాయకులు చిలుకూరి సుధీర్ రెడ్డి ( అమ్ము ) మాజీ ఎంపీటీసీ రాజా మరియు టీడీపీ కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం చేస్తున్న ప్రగడవరం గ్రామ కమిటీ

# పల్లెలను చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి




లింగపాలెం, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 19

పల్లెలను చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఈఓ పిఆర్డీ .జె ఎం రత్నకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఈఓ పిఆర్డీ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి స్వీకరించిన తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ కేంద్రాలకు తరలించి సంపద సృష్టించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే స్వచ్ఛ్ ఆంధ్ర మిషన్ సాధ్యమవుతుందని అన్నారు.

ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిలే కాకుండా ప్రతి పౌరుడు భాధ్యత వహించి చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ల సహకారంతో ప్రతి గ్రామం కూడా చెత్త రహిత గ్రామంగా, ఉత్తమ గ్రామంగా ఉంచాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, గాజు సీసాలు, ఇంటి నుండి తడి చెత్త ,పొడి చెత్తగా వేరు చేసి డంపింగ్ కేంద్రంనుండి సంపద కేంద్రాలుగా మార్చాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# పామిడి లో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు





జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19 ( పామిడి )

భవసర క్షత్రియ సమాజ్, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పలు హిందూ సంస్థల సభ్యులు పాల్గొన్నారు. తలపై కాషాయ టోపీ, మేడలో ఖండువా ప్రతి ఒక్కరు ధరించడం, వీధుల్లో కాషాయ జండాలు వెల్లువేత్తడం కార్యక్రమం ప్రత్యేకత. శివాజి మహారాజ్ చిత్రపటం బంగారు రతంలో ఉంచి గొప్ప ర్యాలీ డబ్బీదార్ ఫిర్కా పాండురంగస్వామి దేవాలయం నుండీ ప్రారంభమై పురవీదులలో పర్యటించి శివాజీ మహారాజ్ విగ్రహం దగ్గరకు చేరుకుంది. శివాజీ విగ్రహానికి క్షిరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గోమాతల రక్షణ, హిందూ మహిళల రక్షణ కై శివాజీ విశేష కృషి చేసారని వక్తలు కొనియాడారు. అనంతరం చిన్న విటోభ ఆలయంలో అన్నదానం చేశారు. భవసర క్షత్రియ సమాజ్ నాయకులు జె. శ్రీనివాసరావు, నాగభూషణరావు, జోజోడే కుమార్, ముకుంద రావు, దత్తు, రామన్, రవీంద్ర నాథ్, విట్టల్ రావు,హిందూ బంధువులు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేసిన ఎమ్మెల్యే జూలకంటి





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 19, మాచర్ల.

ఉమ్మడి కృష్ణ గుంటూరు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల సమయం దగ్గర పడటంతో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎన్నికల ప్రచారాన్ని బుధవారం ఉదృతం చేశారు. ఉదయం నుండే పార్టీ శ్రేణులతో కలిసి మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులను కలసి వారి మద్దతు కోరారు.

ప్రైవేటు పాఠశాలలు, విద్యాసంస్థలు, సచివాలయాలు తోపాటు పట్టభద్రుల ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటును 1గుర్తు పై వేసి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయులను వైన్ షాపులు వద్ద విధులు నిర్వర్తించేలా ఒత్తిడి తీసుకువచ్చి అవహేళన చేశారని అన్నారు. ప్రతి నెల 1వ తారీఖున ఉద్యోగులు జీతాలు అందుకున్న దాఖలాలు చాలా తక్కువ అని జీతాలు వస్తే చాలు అనే స్థాయికి ఉద్యోగులను దిగజార్చిన ఘనత గత వైసిపి పాలకులకే దక్కిందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దిగజార్చినప్పటికీ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పని చేస్తూ ఉందని ఆయన అన్నారు. నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపి పెట్టుబడులు పెట్టించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అహర్నిశలు పాటుపడుతూ ఉందని అన్నారు. రాజధాని లేని ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్ చేసిన ఘనత గత పాలకులదేనని అన్నారు. రాష్ట్ర రాజధాని పునర్నిర్మానానికి ఎన్ డి ఏ ప్రభుత్వం కృషి చేస్తూ ఉందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు పట్టభద్రులు శాసనమండలి ఎన్నికలలో కూటమి అభ్యర్థికి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు మద్దిరాల మ్యాని, మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, క్లస్టర్ ఇంచార్జ్ సయ్యద్ అన్వర్ భాష , ఎన్డీఏ కూటమి నాయకులు కజ్జం సైదయ్య, టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, కొమెర అనంత రాములు, మాచర్ల వాసు, సంబోజి వేణు, మంజుల అనిల్ వర్మ , మాచర్ల బాబు, ఓర్సు క్రాంతి కుమార్, వజ్రం నాయక్, మున్నా రాంబాబు యాదవ్, రెడ్యా నాయక్, కొమెరశివ, ఖాజా మొహిద్దిన్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిర్చి పంటకు కనీస మద్దతు ధర 25 వేలు ప్రకటించాలి

**- మిర్చి రైతులను అన్యాయం చేస్తూ వారి పొట్ట కొడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు..**
**- మిర్చి రైతులు కన్నెర్ర చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.**
**-మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి.**



దామరచర్లమండలం.
ఫిబ్రవరి19.(జనసముద్రంన్యూస్):

మిర్చి పంటకు కనీసం మద్దతు ధర 25 వేలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని రైతుకి అన్యాయం జరగకుండా చూడాలని లేనిపక్షంలో మిర్చి రైతులు కన్నెర్ర చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని రైతు సంఘం జాతీయ నాయకులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు,

మండల పరిధిలోని కల్లేపల్లి,గాంధీనగర్ గ్రామాలలో మిర్చి రైతులతో మాట్లాడి మిర్చి పంటను పరిశీలించారు,ఇట్టి సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన మిర్చికి ధర దారుణంగా పడిపోతున్నదని క్వింటాల్ కు గత సంవత్సరం 25000 వేలు పలికిన పరిస్థితి నుంచి 12 వేలకు ప్రభుత్వాలు,దళారులు తగ్గించి రైతులను నట్టేట ముంచుతున్నారని దీని ఫలితంగా మిర్చి రైతుల ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మిర్చి మార్కెట్ ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం,కేంద్రంపై ఒత్తిడి చేయడంతో పాటు మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు,అలాగే పంట కాలంలో వ్యాపారులు మార్కెట్ లలో ధరలు తగ్గించడం రైతుల నుండి వ్యాపారులకు మిర్చి పంట చేరిన తర్వాత ధరలు రెట్టింపు చేసుకోవడం ప్రతి ఎటా జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మిరప పంట క్వింటాల్ కు కనీస మద్దతు ధర 15000 వేలు ఇస్తామని ప్రకటించి నిమ్మకు నిరెత్తినట్లు ఉండడం సరికాదని మరోవైపు ఎకరాకు 30,40 క్వింటాళ్లు దిగుబడి రావాల్సి ఉండగా క్రిమి కీటకాల వల్ల ఎకరాకు దిగుబడి 12 క్వింటాళ్ల కు తగ్గిందని రైతులు ఎకరాకు పెట్టుబడి 1.5 లక్షల నుంచి రెండు లక్షల వరకు పెట్టి ఉన్నారని ప్రస్తుతం మార్కెట్ లో ఉన్న నరాల ప్రకారం పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఉన్న కారణంగానే రైతులు జిల్లా కేంద్రాలలో ఆందోళనలు చేస్తున్నారని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని వ్యవసాయ మార్కెట్ లలో ప్రభుత్వ నియంత్రణ పెంచి అంతర్జాతీయ మార్కెట్ లలో మిరప పంటకు మంచి ధర ఉన్నందున వ్యాపారులకు పోటీగా మార్క్ ఫెడ్ ద్వారా మిర్చిని కొని రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.వారి వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్,సిపిఎం పార్టీ మండల నాయకులు వినోద్ నాయక్,గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్ర నాయక్,సీఐటీయూ జిల్లా నాయకులు బైరం దయానంద్,రైతులుధీరావత్మాలు నాయక్,ధీరావత్ సైదా,సక్రు,మంగ్యా,శ్రీను తదితరులు ఉన్నారు.



## ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఆయనకు జయంతి శుభాకాంక్షలు తెలిపిన కంభంపాటి



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 19, మాచర్ల. సనాతన ధర్మ పరిరక్షకుడు, హిందూ సామ్రాట్, గెరెల్లా యుద్ధ యోధుడు, సర్వమానవాళికి దిక్సూచి అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయనకు బుధవారం వాసవీ సేవాదళ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కంభంపాటి అనిల్ కుమార్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జయంతి శుభాకాంక్షలు తెలిపిన మాల ఐక్య వేదిక.



జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 19, దుర్గి మండలం అడిగోప్పల గ్రామం. హిందూసామ్రాట్, సనాతన ధర్మ పరిరక్షకుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా,సర్వమానవాళికిదిక్సూచి చూపిన చత్రపతి శివాజీ మహా రాజ్ కి జయంతి శుభాకాంక్షలు తెలిపిన మాల ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కయ్య బుట్టి.

## అంజి నాయక్ ను అభినందించిన డైరెక్టర్ లక్ష్మీ సౌజన్య



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 19, వెల్దుర్తి మండలం. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని మారుమూల గ్రామం అయిన శ్రీరాంపురంతండా కి చెందిన ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ తమ్ముడు అంజి నాయక్ సినిమా స్టోరీస్ రాస్తుంటాడు.అందులోభాగంగా అతని కథలు విన్న డైరెక్టర్ లక్ష్మీ సౌజన్య హైదరాబాద్ లో తన ఇంటి కి పిలిచి తను డైరెక్ట్ చేస్తున్న కొత్త సినిమా కి అంజి నాయక్ స్టోరీ రాసినందుకు అభినందించటం జరిగింది.

## పట్టపగలే ఇంట్లో చోరీ



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19. ఉట్నూర్ మండలంలోని లింగోజి తండా గ్రామంలో పట్టపగలే కండక్టర్ దశరథ్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు.
ఇంటి యజమాని శ్రీలత చెప్పిన వివరాల ప్రకారం బీరువాలో ఉండే ఒక్క తులం బంగారం,ఆరు గ్రాముల కమ్మలు,10 తులాల వెండి లను దొంగలించారు. స్థానిక ఉట్నూర్ ఎస్ ఐ మనోహర్ కి పిర్యాదు చేశారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ జరిపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## పిఎసిఎస్ వైస్ చైర్మన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.19)జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి. ఈకార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కోరిమీల్ల కృష్ణారెడ్డి,రామసాని నివాస్ రెడ్డి ఆముదాల పాండు గౌడ్,సోమ శివకుమార్ పాల్గొన్నారు.

## పామిడి జనసైనికులను వివాహానికి ఆహ్వానించిన జిల్లా సంయుక్త కార్యదర్శి జీవన్



జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి ఫిబ్రవరి 19
పామిడి పట్టణంలో ఉన్న జన సైనికులను జిల్లా సంయుక్త కార్యదర్శి జీవన్ కుమార్ బుధవారం రోజున జనసేన కార్యకర్తలతో సమావేశమై వివాహం మార్చి రెండవ తారీకు ఉన్నందున మీరు ప్రతి ఒక్క రావాలన్నారు అనంతరం మార్చి నెల14 న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం జరుగుతుంది. మనమందరం కలిసికట్టుగా ఉండి ప్లీనరీలో కచ్చితంగా పాల్గొనాలి గతంలో అధికారంలో పార్టీ కోసం పని చేశాము ఇప్పుడు కూడా మనమందరం కలిసి కట్టకుండా పనిచేస్తే రాబోయే రోజుల్లో భవిష్యత్తు మన దీనని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొట్టాల సూరి,వడ్డే రాము, నక్కల రామాంజనేయులు, షేక్షావలి,శరత్ కుమార్, ఖాజావలి,జమీర్,సూర్య ప్రకాష్, వీర ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు

## జాతరకు వచ్చే సామాన్య భక్తులకు పెద్ద పీట వేయాలి: ఆర్డీవో ఏ.శ్రీనివాసులు





లక్కిరెడ్డిపల్లి.. జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19
మార్చి 1,2 నా జరవనున్న గంగమ్మ జాతర సందర్భంగా సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలని అన్నమయ్య ఆర్డీవో ఏ శ్రీనివాసులు అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని స్థానిక గంగమ్మ దేవత ఆలయ ప్రాంగణంలో మండల స్థాయి అధికారులు సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై రివ్యూ చేశారు. జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ఇటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని సూచించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా అదనపు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. జాతర జరిగే మూడు రోజుల్లో పాటు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఎక్కడికి అక్కడ ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టాలన్నారు. శానిటేషన్, మరుగుదొడ్లు స్నానపుగదులు ఏర్పాటు చేసేలా అధికారులు చరోవచూపాలన్నారు. భారీ కెడ్లు ,చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలన్నారు. జాతర మూడు రోజులు ఆర్టిసి వారు ప్రత్యేక బస్సులను నడపాలన్నారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు.దాతల సహకారంతో మంచినీళ్ల ప్యాకెట్లు, వాటర్ బాటిల్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసెలా దాతలను ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తహసీల్దార్ రామాంజనేయులు, ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు , ట్రాన్ స్కో డి. ఈ.నాగముని స్వామీ, ట్రాన్ స్కో ఏ. ఈ.హరినాథ్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ. ఈ.కిషోర్, కొనంపేట పిహెచ్ సి వైద్యులు సిద్దయ్య, దేవాదాయ ఇన్స్పెక్టర్ శివయ్య, ఈ.వో. పి. ఆర్డి ఉషారాణి,ఎస్. ఐ.రవీంద్ర బాబు, ఎక్సైజ్ సి. ఐ.హిమబిందు, ఆర్టీసీ డి.ఏం,టిడిపి మండలనాయకుడు మధన్ మోహన్,వెంకట్రామరాజు, కావాలి ఆంజనేయులు ఆదిమూలం రామచంద్ర మల్లీ, ఎనమల విశ్వనాథ్, రైతు శివ శంకర్, ధన కుమార్, సతీష్ కుమార్, గురు స్వామి రమణ,ఆలయ పూజారులు, చెల్లు గంగరాజు, ,రెడ్డి శేఖర్, ఆలయ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు



జనసముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 19
ఉదయం 11:00 గంటలకు మన చింతలపూడి పట్టణంలో గల బోస్ బొమ్మ సెంటర్ నందు హిందూ హృదయ సామ్రాట్ అయినటువంటి వీర్ చత్రపతి శివాజీ మహారాజ్జయంతివేడుకనునిర్వహించడంజరుగుతున్నది. కావున పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క హిందూ ఈకార్యక్రమంలోపాల్గొని ఆమహావీరుడికి మొట్ట మొదటి సారిగా మన చింతలపూడిలో చేపట్టిన ఈ గొప్ప కార్యక్రమాన్నిజయప్రదంచేయవలసిందిగాకోరుచున్నాము

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు: భాజపా జిల్లా నాయకులు జయరాం



ఎన్ పి కుంట,జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 19:- నంబుల పూలు కుంట మండల పరిధిలోని దిగువ గూటిబైలు గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు శుభ సందర్భంగా భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా సమాచార చట్ట హక్కు జిల్లా కన్వీనర్ జయ రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో భాగంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ విదేశీ దురాక్రమణ చీల్చి చెండాడి వారి గుండెలలో వణుకు పుట్టించిన మహోన్నతమైన శక్తి అన్నారు.అంతేకాకుండా భారతీయ ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం యావత్ భారత జాతికి స్ఫూర్తి శిఖరం చత్రపతి శివాజీ మహారాజ్ అని వీరి త్యాగం దేశం ఎప్పటికీ మరువలేనిదని కొనియాడారు.అదేవిధంగా దాదాపు 300కు పైగా యుద్ధాలు చేసి ఏ ఒక్క యుద్ధంలో నూ గెలుపు తప్ప ఓటమి ఎరుగని మరాఠా యోధుడు శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ కి మాత్రమే ఈ ఘనత దక్కుతుందన్నారు.ఈ వేడుకలలో గ్రామస్తులు వేమనారి,భాస్కర్,సురేష్,కొండమ్మ,రమణమ్మ జ్యోతి, తులసి,ఉత్తమ్మ,ఈశ్వరమ్మ లక్ష్మీనరసమ్మ, చిన్నా, తదితరులు పాల్గొన్నారుం

## కారంపూడి లో ఛత్రపతి శివాజీ మహారాజ్ కు ఘనంగా జరిగిన జయంతి వేడుకలు



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 19.
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణం నందు విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఛత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూలదండలు వేసి, స్వీట్స్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు శెట్టి హనుమంతరావు, రాష్ట్ర ఆర్య వైశ్య సంఘ నాయకులు భవిరిశెట్టి రామారావు, బిజెపి జిల్లా నాయకులు పువ్వాడ శ్రీనివాసరావు, కజ్జం ఆంజనేయులు, తెలుగుదేశం సీనియర్ నాయకులు కొంగర లక్ష్మీనారాయణ, లింగాల శ్రీనివాసరావు, ఆర్య సంఘం మండల అధ్యక్షులు ఎస్పిఆర్ కృష్ణ, మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు, విశ్వహింద పరిషత్ సభ్యులు గణితి అమరయ్య, కటకం అనిల్ కుమార్, సాగి వెంకయ్య, కొల్లిపర సుబ్బారావు, తోట రంగారావు, బొంకూరి రఘునందన్, బిజెపి మండల నాయకులు వేద వెంకటకోటిరెడ్డి,తదితరులుఈకార్యక్రమంలోపాల్గొన్నారు.


## ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



పుల్లల చెరువు, ఫిబ్రవరి 19 జనసముద్రం న్యూస్. ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈవో 2 ఇందిరాప్రసాద్ తెలిపారు. మండలకేంద్రమైన పుల్లల చెరువు లో ని భవిత కేంద్రం లో బుధవారం నిర్వహించిన ఫిజియోథెరఫీ కేంద్రాన్ని ఆమె బుధవారం తనిఖీ నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన పదిమంది ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులకు ఫిజియోథెరఫీ వైద్యులు డాక్టర్ వి.అంకారవు వైద్యపరీక్షలు నిర్వహించారు.క్రమం తప్పకుండా విద్యార్థులు ఇంటివద్ద చేయవలసిన పద్ధతులను వారి తల్లిదండ్రులకు సూచించారు.
ఈ కార్యక్రంలో ఐఆర్టీ తేజరూపిని,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా..

### పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి హసేన్ షరీఫ్.



లింగపాలెం, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 19. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి హసేన్ షరీఫ్ మండలంలోని ధర్మాజీ గూడెం గ్రామంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ముందుగా బస్టాండ్ సెంటర్లో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి షరీఫ్ మాట్లాడుతూ నా విజయానికి పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పట్టభద్రుల నిరుద్యోగులకు ఉద్యోగాలు, కార్పొరేషన్ ద్వారా లోన్లు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పట్టభద్రులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జూలకంటి కి వినతి పత్రం అందజేసిన అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 19, వెల్దుర్తి. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి అయన నివాసం వెల్దుర్తి గ్రామం & మండలం లో అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణ న్యాయం చేయాలని, ఈనెల 28/02/25న జరుగబోవు బడ్జెట్ సమావేశంలో మాట్లాడాలని తెలియజేస్తూ 19.2.2025 అనగా బుధవారం పల్నాడు జిల్లా కార్యదర్శి వి. మధుసూదనరావు, సహాయ కార్యదర్శి నరమాల చంద్రయ్య, కొత్త నాగేశ్వరరావు,టి.శేషయ్య వినతి పత్రం అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.